నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం ఫిబ్రవరి 29, 2024 www.navatelangana.com

50ఏళ్లు నిండిన దర్జీలందరికీ పింఛన్లు ఇవ్వాలి

- టైలర్ల సంఘం మండల అధ్యక్షులు నరసింహ

మిడ్జిల్ : 50 సంవత్సరాలు నిండిన దర్జీ లందరికీ ఉద్యాప పింఛన్ ఇవ్వడంతో పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దుస్తువులు, పోలీస్ దుస్తులను స్థానికంగా ఉండే దర్జీలకు ఇవ్వాలని టైలర్ల సంఘం మండల అధ్యక్షులు పీ. నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకు రెడీమేడ్ దుస్తులు రావడంతో టైలర్ వృత్తినే నమ్ముకొని గ్రామాలలో నివసిస్తున్న టైలర్ లందరికీ ప్రభుత్వమే ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసి, ప్రభుత్వ అధికారుల దుస్తులను స్థానికంగా టైలర్ పనిచేస్తున్న వారికి ప్రభుత్వం దుస్తులను ఇవ్వాలని కోరారు.గతంలో ఉన్న ప్రభుత్వాలు స్థానికంగా పనిచేసుకునే టైలర్లను ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామీణ స్థాయికి రెడీమెంట్ దుస్తులు రావడంతో చాలామంది దర్జీలు పూట గడవక ఎంత ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. అర్హులైన టైలర్ లందరికీ డబల్ బెడ్ రూమ్ లు కూడా మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ , వెంక రెడ్డి తిరుపతి నామిని శ్రీను, ఉస్మాన్, శ్రీనివాసులు, టైలర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



మహబూబ్ నగర్ : రాష్ట్రంలోని అర్హులందరికీ ఎంతో ఆర్థికంగా లాభం చేకూర్చే కాంగ్రెస్ పార్టీ మరో 2 గ్యారెంటీలను అమలు చేసినందున జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు వసంత ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యానికి గాను ఇప్పటికే నాలుగు గ్యార ంటీలు అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు.రేవంత్ రెడ్డికి జిల్లాలోని పేద మహిళలందరూ రుణపడి ఉంటారని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీలో రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం పెంపు రూ.500 కి గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు వంటివి ప్రధానంగా మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న హామీలను చూసి ప్రతిపక్షులకు దిమ్మతిరిగి పోతుందని ఎద్దేవాచేశారు.

రేషన్‌కార్డు లేకుండా పథకాలు ఎలా..?

- ఆరుగ్యారంటీలకు దూరంగా పేదలు
- మూడేళ్లక్రితం రేషన్‌కార్డులకు దరఖాస్తు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గత మూడేళ్లుగా రేషన్ కార్డుకోసం పేదలు దరఖాస్తు పెట్ట అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఆహార భద్రతకే కాదు.. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆరుగ్యారంటీలకు సైతం తెల్లరేషన్ కార్డును ప్రామాణికం చేశారు. రేషన్‌కార్డు తో పాటు ఆధార్‌కార్డు ఉండాలని చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే... ముందుగా రేషన్‌కార్డులు అందజేయాలని పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

రేషన్‌కార్డులు లేనిదే సంక్షేమ పథకాలు అందజేయ లేమని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలను అమలు చేసేది నిరంతర ప్రక్రియ అని ఒక వైపు చెబుతూ... మరోవైపు రేషన్ కార్డుల పేరుతో మడత పేచీ పెడుతు న్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 12,45,675 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. 2018లో కొంత మందికి ఇచ్చారు.. ఆతర్వాత ఇప్పటి వరకు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారు 2,34,568ల మంది ఉన్నారు. ఇంకా అనేక కుటుంబాలు ఉమ్మడి కుటుంబం నుంచి వేరుపడతున్నారు. ఈ లెక్కన లబ్దిదారుల సంఖ్య ఇంకా అధికంగానే ఉంటుంది. ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే ఆధార్ కార్డు మీద



ఆధార పడి ఉంటుంది. మిగితా పథకాలైన గ్యాస్, గృహజ్యోతి, ప్రతి నెల మహిళలకు ఫించను ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిస్థలం, ఉద్యమ కారులకు స్థలం, రైతు భరోసా చేయూత వంటి పథకాలు మొత్తం రేషన్‌కార్డుపైనే ఆదార పడి ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో రెండు లక్షల మందికి పైగానే అర్హులై రేషన్ కార్డులు లేకుండా ఉన్నారు. వీరికి ముందు రేషన్ కార్డులు ఇచ్చి పథకాల అమలులో అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

ముందుగా రేషన్‌కార్డులు ఇవ్వాలి..



మూడేళ్ల క్రితం ఒకసారి రేషన్‌కార్డులు ఇచ్చి చేతులు దులుపు కున్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే పథకాలు చేరాలంటే. .రేషన్‌కార్డులు తప్ప నిసరిగా అంద జేయాలి.లేనిచో అర్హులు అవకాశాలు కోల్పోతారు. తెలంగాణలో సంక్షేమ పథకా లు అమలు కోసం ప్రభత్వం కృషి చేయాలి. లేనిపక్షంలో ఉద్యమం చేయక తప్పదు.

- ఎండీజబ్బార్,సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి, వనపర్తి.

కుటుంబాలు వేరుపడి మూడేళ్లైంది..
రేషన్‌కార్డు ఇవ్వలేదు

మేము ఉమ్మడి కుటుంబం నుంచి వేరు పడి మూడేళ్లయ్యింది.కొత్తగా కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాం. సైట్ లేదనే కారణం చెప్పి కార్డు ఇవ్వడం లేదు. కాగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారంటీలు సైతం కార్డు లేకుండా పథకాలు ఇవ్వమని చెబుతున్నారు.

- రేణమ్మ, గృహిణి, నాగర్‌కర్నూల్.





ఎన్నికల నియమావళి అమల్లోకి..

- కలెక్టర్ , ఎన్నికల అధికారి జీ. రవినాయక్

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి స్థానానికి ఉప ఎన్నిక మార్చి 28న నిర్వహణకు కేంద్ర ఎన్నికలసంఘం (ఈ.సీ.ఐ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసినందున తక్షణం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. బుధవారం మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ ఊప ఎన్నిక సంబంధించి కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మోడల్‌కోడ్ పాటించాలని కోరారు. ఉప ఎన్నిక షెడ్యూల్ , నామినేషన్ ఫారంపై కలెక్టర్ రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించారు. ఉపఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి4న ఎన్నికల సంఘం విడుదల చేయ నున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడు దలతో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి పరిధిలోని మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఎన్నికల కోడ్ తక్షణం అమలులోకి వచ్చిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 4న నోటిఫికేషన్ జారీ, నామినేషన్‌లకు తుది గడువు మార్చి 11, మార్చి 12న నామినేషన్‌ల పరిశీలన, నామినేషన్‌ల ఉపసంహరణకు మార్చి 14, మార్చి 28 ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్ 4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. సభలు,సమావేశాలు, ర్యాలీలు, మైక్ అనుమతులు,వాహన అనుమతులు సంబంధిత కలెక్టర్‌ల నుంచి పొందవచ్చుని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం.డీ. ఇద్రిస్ ,బీ.జె.పీ నుంచి రాజేందర్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ అఖిల ,ప్రసన్న, ఎన్నికల డీ.టీ.జాఫర్ పాల్గొన్నారు.

మోడీ పాలనలో సంక్షోభం

- దేవుడి జపంతో ఓట్ల రాజకీయానికి కుట్రే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్‌నరసింహా



మహబూబ్ నగర్ : పదేళ్ల మోడీ పాలనలో దేశంలోని సకల రంగాలను ఉద్దేశపూర్వకంగానే సంక్షోభంలోకి నెట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మహబూబ్ నగర్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఎస్.సంతోష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ దేశంలోని సకల సంపదలను కారు చౌకగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ దిగ్గజాలకు మోడీ సర్కార్ దోచిపెడుతుందని అన్నారు. ఆర్థిక నేరగాళ్లకు బీజేపీ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని దుయ్యబట్టారు. దేశంలో వ్యవసాయ రంగం దివాలా చేసిందని, నిరుద్యోగ సమస్య జడలు విప్పి నాట్యం చేస్తున్నదని , భారత రాజ్యాంగ పీఠికకు సమాధి కడుతూ మనువాద సిద్ధాంతానికి ఆజ్యం పోస్తున్నారన్నారు.దేశంలో సంక్షేమం, అభివృద్ధి ఎండ మావిలుగా మారాయని, గర్భ గుడిలో ఉండాల్సిన దేవుడు రాజకీయ రంగ ంలోకి తీసుకొచ్చి దేవుడి పేరు ఓట్లు దండుకునే కుట్రలకు మోడీ ప్రభుత్వం తెరతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతూ నియంత పాలన సాగిస్తు న్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని మట్టు పెట్టాలని అన్నారు. ప్రజలు రాజకీయ చైతన్యంతో పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని బలప రచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బీ.బాల కిషన్, సీపీఐ కార్యవర్గ సభ్యులు పీ.సురేష్, డీ.రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోట కదిరి నరసింహ, అమర జ్యోతి, శ్రీను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎంపీ ఎన్నికలో..
గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

- రాష్ట్ర కాంగ్రెస్ దివ్యాంగుల సెల్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



మహబూబ్ నగర్ : దివ్యాంగుల సంక్షేమాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల పార్టీ దివ్యాంగుల విభాగం సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. దివ్యాంగుల సంక్షేమంపై మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ చర్చకు రావాలని కోరారు. గత పదేళ్లుగా దివ్యాంగుల దినోత్సవానికి హాజరు కాని ఏకైక మాజీ సీఎం కేసీఆర్ అని ఎద్దేవాచేశారు. జిల్లాకో దివ్యాంగుల స్టడీ సెంటర్ అంటూ మేనిఫోస్టోలో 'పెట్టిన' బీఆర్ఎస్ ఆ హామీని నెరవేర్చలేదని, హెల్త్ కార్డ్ లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. ఆ నాడు కాంగ్రెస్ హయాంలో దివ్యాంగుల వాహనాలకు ఇచ్చే సబ్సిడీని, అంత్యోదయ కార్డులను గత ప్రభుత్వం ఎత్తివేసిందని విమర్శించారు. ఇలా చెప్పుకూంటూ దివ్యాం గులకు 100 రకాల అన్యాయాలను కేసీఆర్ చేశారని ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలో 12 కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల గెలుపు కోసం శ్రమించిన దివ్యాంగుల ందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్నల్లో ఎంపీ ఎన్నికల్లో పార్టీ దివ్యాంగుల విభాగం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. అనంతరం సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన దివ్యాంగులకు రాబోయే కార్పొరేషన్ నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో దివ్యాంగులకు రూ.6వేల పింఛన్, మిగతా వర్గాలకు రూ.4వేల పింఛన్, దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం అమలుచేయడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సతీష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు తెలుగు వెంకటేశ్, నాయకులు కురువ శ్రీనివాసులు, బురాణప్ప, నగేష్ గౌడ్, అజీజ్ ఖాన్, నరసింహులు, పాండునాయక్, వెంకట్ రెడ్డి, రాంచంద్రయ్య, గుండ నాయక్, అరుణ్, బాష తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా యోచనలో ఎంపీ రాములు

- అదే బాటలో బీఆర్ఎస్ నాయకులు జక్క రఘునందన్‌రెడ్డి
- బీజేపీలోకి వెళ్లేసూచన
- నేడు డిల్లీలో కండువా కప్పుకునే చాన్స్




నవతెలంగాణ- మమబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎంపీ పీ.రాములు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో కలిసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. 2018లో పార్లమెంట్ ఎన్నికలకు ముందు టీడీపీని వదలి బీఆర్ఎస్‌లోకి చేరి రాములు అనతికాలంలోనే ఎంపీగా బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఆతర్వాత జరిగిన స్థానిక ఎన్నికల్లో ఆయన కుమారుడు భరత్ ప్రసాద్ జెడ్పీటీసీగా గెలిచి చైర్మన్ పదవీని ఆశించారు. ఆయితే ఈ పదవీ ఆయనకు దక్కకుండా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మర్రిజనార్ధన్‌రెడ్డి అడ్డుకున్నారనే అపోహ కల్గింది. చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన పద్మావతి బంగారయ్యకు ముగ్గురు పిల్లిలు అన్న కారణంగా కోర్టు ఆదేశాలతో ఆమె పదవి నుంచి వైదొలిగారు. అప్పుడూ భరత్ ప్రసాద్‌కు జెడ్పీ చైర్మన్ పదవి రాకుండా అడ్డుకున్నారనే విమర్శలు తీవ్రంగా వచ్చాయి. ఆ తర్వాత జరిగిన వరస సభలకు ఆయన గైర్హాజరయ్యారు. తాజాగా నాగర్‌కర్నూల్ ఎంపీ సీటు ఆశించి తండ్రి కుమారులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేడు ఇరువురు డిల్లీకి పోయి పెద్దల సమక్షంలో కండువా కప్పుకుంటారనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. జక్క రఘునందన్‌రెడ్డి సైతం.. బీఆర్ఎస్ నాయకులు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ జక్క రఘనందన్‌రెడ్డి సైతం పార్టీని వీడుతున్నట్లు తెలుస్తోంది. మొదటి బీజేపీ విధానాలు కల్గి బీఆర్ఎస్‌లోకి రాకమందు ఆయన బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆ తర్వాత మర్రి జనార్ధన్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. మర్రి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే కాగా ఈయన మాత్రం ఆశించిన స్థాయిలో పెద్దపదవులు రాలేదు. డీసీసీబీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. అనేక సార్లు మర్రికి జక్కకు పొరపొచ్చాలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. అయినా ప్రజల ముందు తేడా రాకుండా కపించారు. తాజాగా జక్క రఘునందన్‌రెడ్డి పార్టీ వీడటంతో బీఆర్ఎస్‌లో నీలి నీడలు కమ్ముకున్నాయి.

మానవ పురోగతికి సైన్స్ మూలం

- పాలమూరు యూనివర్సిటీ ఇన్‌చార్జీ రిజిస్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి



మహబూబ్ నగర్ : మానవ పురోగతికి సైన్స్ ఒక మూలమని పాలమూరు యూనివర్సిటీ ఇన్‌చార్జీ రిజిస్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ లో లైబ్రరీ ఆడిటోరియంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 2 రోజుల జాతీయ సదస్సు కెమిస్ట్రీ ఫర్ ఏ సస్టైన్బుల్ ఫ్యూచర్ అనే అంశం పై జరిగింది.ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా పీయూ ఇంచార్జ్ రిజిస్ట్రార్ డా మధు సూదన్ రెడ్డి హాజరై, మానవ జీవితం లో సైన్స్ పాత్ర అద్భుతం అని, ప్రకృతినీ మనం గౌరవిస్తే, ప్రకృతి మనలను గౌరవిస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను చెత్త కుండీలో వేయాలని, ఆరోజుల్లో అదునూతమైన పరికరాలు లేకపోయినా రామాన్ తన ఆలోచనలకూ ప్రయోగ రూపం లో జవాబు లభిస్తుందని నమ్మకంతో అడుగులు వేశారాని, ఫిజిక్స్‌లో నోబెల్ పొందిన తొలి ఆశియవాసి సీవీ రామాన్‌ని ఆదర్శ ంగా తీసుకొని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని, మానవ సుస్థిర అభివృద్ధి లో కెమిస్ట్రీ పాత్ర ముఖ్యమైనదని, అన్నారు. సైన్స్ లో జరిగే నూతన ఆవిష్కరణ లను గమనించాలని, ప్రకృతి నీ అర్థం చేసుకోవడమే సైన్స్ అని అన్నారు. కన్వీనర్ డా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగానికి పనిచేసిన వారి సేవలను కొనియాడితూ డా నూర్‌జహాన్‌ను, డా కిషోర్‌ను, డా చంద్ర కిరణ్‌ను, ప్రొ మూర్తి ని రామ్మోహన్ లను సన్మాని ంచారు. దాదాపు 100 పైగా వచ్చాయని, 200 మెంబెర్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, బెస్ట్ పోస్టర్ ప్రెసెంటేషన్ గా శుభ హైదరాబాద్, రెండవ బెస్ట్ పోస్టర్, ప్రశాంత్, మూడవ ప్రైజ్ . జగదీష్, ఓయూ, కనసోలేషన్ ప్రైజ్ రవీందర్ రెడ్డి, కమల్లీ కు అప్రెసి యేషన్ సర్టిఫికెట్స్‌తో పాటు నగదు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ డా చంద్ర కిరణ్, ఈసీ మెంబెర్ డా నూర్ జహాన్, ప్రొ శివ కుమార్ డా కిషోర్ , ప్రొ.మూర్తి , ప్రిన్సిపాల్ డా బషీర్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య కో కన్వీనర్స్ రామ్మోహన్, . అయేషా హష్మీ,డా . రవి కుమార్, సిద్ధ రామ గౌడ్, డా రూపావాణి, డా. . రామరాజు, బేబీ లత, డా దీప్తి రెడ్డి, స్కాలర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్‌సత్యం, రఘు, శంకర్, అనిత, గాయత్రి, నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

మానవ మనుగడలో సైన్స్ కీలకం..

సైన్స్ మానవ మనుగడలో ఒక కీలక ఘట్టం అని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 10వ వార్డు క్రిస్టియన్ పల్లి, హీరా మోడల్ స్కూల్, చైతన్య హై స్కూల్ తక్షశిల హైస్కూల్లో నిర్వహించిన సైన్స్ సంబరాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సైన్స్ ఎంతోఅభివృద్ధి చెందిందని, ప్రతి విద్యార్థి సైన్స్ పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్‌అహ్మద్, వివిధ పాఠశాల యజమాన్యాలు పాల్గొన్నారు.

స్వదేశీ సాంకేతికతో భారత్ ముందుకు..

భారతదేశంలో ఈసారి వికసిత భారత్లో భాగంగా స్వదేశీ సాంకేతిక నైపుణ్యాలు పెరిగి ప్రపంచంలో ముందడుగు వేస్తుందని జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కే.ఎస్ రవికుమార్ అన్నారు. కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ రవికుమార్ పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను తిల కించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లా డుతూ ఈ సంవత్సరపు సైన్స్ దినోత్సవ ముఖ్య ఉద్దేశం" వికసిత్ భారత్‌కు స్వదేశీ సాంకేతిక నైపుణ్యాలు" అని తెలిపారు. చిన్న చిన్న అన్వేషణలు పెద్ద అన్వేషణకు దారి తీస్తాయి అని అన్నారు. మీరు చేసే ఆవిష్కరణలు మీ భవిష్యత్‌కు పునాది వెస్తాయన్నారు. మీరు చెబట్టబోయే నూతన ప్రయో గాలకు మీ వెంబడి కళాశాల ఎప్పుడూ ఉంటుందని వివరించారు.సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం, ఉపన్యాస, వ్యాస రచన పోటీలలోని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా చంద్రశేకర్ , కళాశాల అధికారి లెఫ్ట్ నెంట్ డా. గురూ రాఘవేంద్ర రెడ్డి, వివిధ శాఖల విభాగాధిపతులు , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




సంక్షేమ హాస్టళ్లలో ..
విద్యార్థులు మానసిక ఒత్తిడీని జయించాలి

- కలెక్టర్ జీ. రవి నాయక్

మహబూబ్‌నగర్ : సంక్షేమ హాస్టల్లో ఉంటూ విద్య నభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులు మానసిక ఒత్తిడీలకి లోనుకాకుండా వారిని మానసికంగా స్థిరంగా, దృఢంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంక్షేమశాఖ హాస్టళ్ల విద్యార్థినీ, విద్యార్థులలో ఆత్మహత్య ప్రయ త్నాలను నివారించుట, మానసికంగా కృంగి పోకుడా మానసిక స్థైర్యాన్ని ప్రోత్సహించడానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారులకు ఒక రోజు శిక్షణా,అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ జీ. రవినాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ప్రైవేటు హాస్టల్లో ఉంటున్న పిల్లలు మానసిక ఒత్తిడీకి లోనై ఆత్మహత్యలు చేసుకో వడం జరుగుతుందని, వాటిని నివారించడానికి పాటుపడాలని ఉద్బోధి ంచారు. అన్ని హాస్టల్లో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, సీసీ కెమెరాలు, లేనట్టాయితే సదుపాయాల కోసం పై అధికారులకు తెలియజేస్తే మంజూరు చేస్తామన్నారు. ఈ సంద ర్భంగా మనస్తత్వవేత్త డాక్టర్ పీ. లక్ష్మణ్ మాట్లాడుతూ శారీరక రోగానికి మ నం ఎంత ప్రాధాన్యత ఇస్తామో మానసిక రోగానికి కూడా అంతే ప్రాధా న్యత ఇవ్వాలని మనస్తత్వవేత్త డాక్టర్ పీ. లక్ష్మణ్ సూచించారు. ఈ కార్యక్ర మంలో మహబూబ్‌నగర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డీ డీ పాండు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారులు యు. రామ్ లాల్(నాగర్ కర్నూల్), సరోజ (గద్వాల), ఏ .నుషిత(వనపర్తి)ఉమ్మడి జిల్లాల సహాయ సాంఘిక సంక్షేమాభి వృద్ధిఅధికారులు,వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుకి విద్యార్థి ఎంపిక



హన్వాడ : మండలకేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సాయి కీర్తన పెద్దదర్పల్లి గ్రామానికి చెందిన విద్యార్థినికి జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైంది. పెద్దదర్పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి జిల్లా స్థాయి అవార్డుకు ఎంపిక కావడంతో మండల విద్యాధికారి రాజునాయక్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థినీని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.

బైక్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు ..
వ్యక్తి మృతి



మిడ్జిల్ : బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో కొమ్ము నరసింహ (58)మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన కొమ్ము నరసింహ అలియాస్ పోవుల నరసింహ వాడియాల గ్రామం నుంచి మిడ్జిల్‌కు బైక్‌పై వస్తుండగా కల్వకుర్తి నుంచి జడ్చర్ల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై సంగమేశ్వర గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో కొమ్ము నరసింహకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి 108 చేరుకోవడంతో స్థానికులు కొమ్ము నరసింహను మహబూబ్‌నగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకి భార్య, కుమా రుడు ,కుమార్తె ఉన్నారు. మండల కేంద్రంలో పూల వ్యాపారం చేస్తూ గ్రామంలో కులవృత్తి అయిన డప్పు కొట్టుకొని జీవనం సాగిస్తే ఉండేవాడని, కొమ్ము నరసింహ అకాల మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటని మాజీ సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులుతెలిపారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక

2

వనపర్తి

గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని డాపోడీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు నిర్వహించారు. కలెక్టర్‌గా తరుణ్, డీఈవోగా సాయిరాం, ఎంఈఓగా చరణ్, హెచ్‌ఎంగా అఖిలేష్ యాదవ్, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బత్తుల రాముడు, ఉపాధ్యాయులు లక్ష్మి , కళ్యాణి, పార్వతి రాజేశ్వరి, మాసం తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సైన్స్ మేళా ..



పెబ్బేరు : జడ్పీహెచ్ఎస్ పెబ్బేరు బాలల ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అనేక రకాల సైన్స్ అంశాలను ప్రయోగాల ద్వారా ప్రదర్శించారు.పాఠశా లల్లో ఉన్న సైన్స్ పరికరాలను ప్రదర్శనలో పెట్టారు.గుండె నాడీక ణము,కిడ్నీ,,మెద డు,ఉమ్మెత్త పుష్పము,,ఆర్బిటల్స్ నిర్మాణాలను రంగులతో వేసి అంశాలను వేశారు.అనంతరము సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్‌రావు అందజేశారు.ఈ సందర్భంగా సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండలంలోని భూ న్యాయపూర్ ప్రభుత్వ పాఠశాల,పట్టణంలోని మంటేస్సోరి ప్లేవే స్కూల్లో,సైన్స్ మేలను ఘనంగా నిర్వహిం చారు.రంగారెడ్డి ,మద్దిలేటి,డి కృష్ణయ్య ,శ్రీవిద్య, బాలరాజు రమణమ్మ జ్ఞానలక్ష్మి అనురాధ రామకృష్ణ ఆయా పాఠశాలల కరస్పాండెంట్లో ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్
- విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ - వనపర్తి

బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.



పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ప్రశ్నించారు. స్పందించిన అధికారి ఈరోజు జిల్లావ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 6940 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 6627 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని, 313 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి.మద్దిలేటి కలెక్టర్ వెంట ఉన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమైన పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది ఒకటి ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవది వికాస్ జూనియర్ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 324 మంది విద్యార్థులకు గాను 29మంది గైరాజరయ్యారు, అదేవిధంగా వికాస్ జూనియర్ కళాశాల 153 మంది విద్యార్థులకు 6మంతి గైర్హాజరైనట్లు సంబంధిత కస్టో డియల్ సిబ్బంది తెలిపారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు



ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 73 మంది విద్యార్థుల గాను 70 మంది హాజరయ్యారని, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దారు వరలక్ష్మి పరిశీలించి వసతులపై ఆరా తీశారు.



సమ్మెను విరమింపజేసిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ కార్మికులు వేతనాలను ఇవ్వాలని సీఐటీయు ఆధ్వర్యంలో రెండో రోజు సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరం దగ్గరకు అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ వచ్చి సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎస్.రమేష్, జిల్లా నాయకులు ఎ.బుచ్చన్న, పి.వెంకటేష్, యూనియన్ నాయకులు ప్రభాకర్, ప్రేమ్ కుమార్, కార్మికులతో చర్చించారు. పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లించాలని, ఏరియర్స్ ఇవ్వాలని కోరగా చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం రెండు నెలల వేతనాలు ఇస్తామని చెక్కు అందజేశారు. మిగిలిన మూడు నెలల వేతనాలని ఒక్క నెల వేతనాన్ని నాలుగు రోజుల తర్వాత మిగిలిన రెండు నెలల వేతనాలని బడ్జెట్ సమావేశం అయినా వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న ఎనిమిది నెలల ఏరియర్స్‌ను మార్చి చివరినాటికి మొత్తం చెల్లిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. లేని యెడల మరోసారి సమ్మె చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లెనిన్, నాగభూషణగౌడ్, కార్మికులు హరికృష్ణ, సునీల్, రవీందర్, శ్రీను, కాకి శ్రీను, అజెందర్, నాగరాజు, తిప్పన్న, ప్రదీప్, పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలో గోవర్ధనగిరి గ్రామంలో నర్సరీనీ, గ్రామ స్పెషల్ అధికారి, మండల తహసీల్దార్ వరలక్ష్మి బుధవారం పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని వేసవికాలం కావడంతో మొక్కలు ఎండిపోకుండా నీటిని, పోయాలని, ఎండిపోకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యదర్శుల ధర్నా విరమణ



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జిల్లా పంచాయతీ కార్యదర్శులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ప్రదీప్ , కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని రేచింతల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మన్నెం పై సోమవారం గ్రామనికి చెందిన ఉద్యాల రాములు మాజీ వార్డు మెంబర్ వీధిలైట్లు వెలగడం లేదని, తెలిపిన పట్టించుకోవడంలేదని, పరుష పదజాలంతో దాడికి ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. ఇట్టి విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి మన్నెం మాట్లాడుతూ.. గ్రామంలో రాములు అనే మాజీ వార్డు నెంబర్ నేను మీకు కనబడటం లేదా అని చెప్పి చెంపపై కొట్టానన్నారు. ఆ సందర్భంగా మాజీ జడ్పీటీసీ భర్త బీసన్న కూడా ఉన్నారని, కావున వీరిద్దరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎట్టకేలకు రాజీ..

ఉదయం నుంచి జరిగిన ధర్నా ప్రదేశానికి మధ్యాహ్న సమయంలో రేచింతల గ్రామానికి చెందిన ప్రజల సమక్షంలో కుందేల రాములు వచ్చి గ్రామ కార్యదర్శికి క్షమాపణ చెప్పడంతో ఎట్టకేలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు ధర్నా విరమించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలి

- ఎస్సై హరిప్రసాద్ రెడ్డి
- మాస్టర్ మైండ్‌లో సైన్స్ మేళా



నవతెలంగాణ - పెబ్బేరు

సైన్స్ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాల ప్రాంగణంలో సీవీ.రామన్ జయంతిని పురస్కరించుకొని సైన్స్ మేళా, ఫుడ్ ఫెస్టివల్, చిన్నారుల ఫ్యాషన్ షో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెబ్బేర్ పట్టణ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సైన్స్ మేళాలో భాగంగా గ్లోబల్ వార్మింగ్, చంద్రయాన్-3, పర్యావరణ, కాలుష్య నివారణ, హైడ్రాలిక్ లిఫ్ట్, రసాయన, భౌతిక శాస్త్ర ప్రయోగశాలలు, గుండె, ఊపిరితిత్తుల పనితీరు ఎన్నో శాస్త్ర, సాంకేతిక, భాషాపరమైన ప్రాజెక్టులను పాఠశాల విద్యార్థులు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియపరుస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తుపై పాటించవలసిన అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చా రెడ్డి, శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఈర్లదిన్నె భరత్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి, కరస్పాండెంట్ లావణ్య, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉప ఎన్నికలను నిర్వహించేందుకు సహకరించాలి

- కలెక్టర్ తేజస్ నందపాల్ పవర్



నవతెలంగాణ - వనపర్తి రూరల్

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కోరారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఉపఎన్నిక నిర్వహణ ఓటర్లు, ఓటర్ జాబితాపై చర్చించారు. స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఫిబ్రవరి 26న ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని ఆయన తెలిపారు. మార్చి 4న నోటిఫికేషన్ విడుదల అవుతుందని, 11వ తేదీ వరకు నామినేషన్లు వేయవచ్చునని ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున నామినేషన్లు ఉపసంహరణ మహబూబ్‌నగర్‌లోనే ఉంటుందని 12న నామినేషన్ల పరిశీలన జరుగుతుందన్నారు. మార్చి 14న ఉపసంహరణ ఉంటుందని, మార్చి 28న ఎన్నికలు నిర్వహించి, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఇందులో ఓటర్లుగా ఉంటారని ఓటరు జాబితా ఇవ్వడం జరుగుతుందని, ఎవరిదైనా ఓటరు జాబితాలో పేర్లు లేకున్నా, మార్పు చేర్పులు ఉన్న ఫారం-17 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధమైనటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందో అదేవిధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలలోను ఉంటుందన్నారు. ప్రచారానికి సంబంధించి ఎలాంటి అనుమతులు కావాలన్నా అన్ని పార్టీలకు సమాన అవకాశాలు ఇస్తూ పారదర్శకంగా అనుమతులు ఇస్తామని వనపర్తి జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీల తరపున బీఆర్ఎస్ నుండి సయ్యద్ జమీల్, ఎంఐఎం నుండి ఎంఏ రహీం, బీజేపీ నుండి దాస రాజ్ ప్రవీణ్, సీపీఐ(ఎం) నుండి మండ్ల రాజు, టీడీపీ నుంచి డి.బాలరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి నందిమల్ల త్రినాథ్ ఎస్.వెనాచారి తదితరులు పాల్గొన్నారు.



చెరుకు రైతుల సమస్యలపై వినతి

నవ తెలంగాణ - ఆత్మకూరు

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా చెరుకు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ చెరుకు రైతు సంఘం గత 10 సంవత్సరాల నుండి పరిశ్రమకు చెరుకును పంటను పండించి , పరిశ్రమకు గానుగకు పంపుతున్నాము. మొదట యాజమాన్యం సబ్సిడీలు, లోన్లు ఇచ్చి, కోతలకు కూలీల ధరలు అదుపులో ఉంచడం, సిబ్బంది కృషితో టన్నేజి కూడా బాగా వస్తుండడంతో ఐదు , ఆరు సంవత్సరాల వరకు చెరుకు రైతులు పడ్డ బాగానే పండించారు. అప్పుడు రికవరీతో సంబంధం లేకుండా యాజమాన్యం అదనంగా ధర ఇచ్చింది. ఎరువుల మందులు ధరలు, కోత కూలీల ధరలు పెరగడంతో పెరిగిన ధరలకు అనుకూలంగా చెరుకు ధరలు జరగడం లేదు. కావున తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో మాదిరిగా చెరుకు రైతులకు ప్రభుత్వ పరంగా మద్దతు ధర ఇప్పించాలని, గత పది ఏళ్లుగా నిలిచిపోయిన డ్రిప్పు పరికరాలు సబ్సిడీని కొనసాగించి చెరుకు రైతులకు ప్రోత్సాహకాన్ని ప్రభుత్వ పరంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. లేబర్ పంటల సమస్య తీవ్రంగా ఉన్నందున కోత మిషన్లను సబ్సిడీపై రైతులకు అందించే చర్యలు తీసుకోవాలని, రవాణా నిమిత్తం మమ్మల్ల పల్లి నుండి పరిశ్రమ వరకు డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేయాలని, చెరుకు రైతులని సీడీసీ చైర్మన్ మెంబర్లుగా నియమించాలని, ప్రభుత్వ విధానం రూపొందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు రాజన్న, ఉపాధ్యక్షులు అంజనేయులు, సహకార దర్శి రవి , మేదరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గౌడ్ అన్నల ఆత్మీయ సమ్మేళనం

- గౌడ్ అన్నలారా రండి కదలి రండిలి.
- రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కె.నాగరాజు గౌడ్.
- మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం సమావేశం

నవతెలంగాణ - ఆత్మకూరు

మార్చి 24వ తేది ఉదయం 10గంటలకు కన్వెన్షన్ హాల్ భూత్పూర్ రోడ్డు, మహబూబ్‌నగర్, కల్లు, గీతా కార్మిక సహకార సంఘం, అన్నల ఆత్మీయ సమావేశం మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలోని మక్తల్, దేవరకద్ర, నారాయణపేట్, షాద్‌నగర్, జడ్చర్ల, కొడంగల్, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని గౌడ్ అన్నల సమావేశ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కావున గౌడ్ సోదరులందరూ తప్పకుండా ఈ ఆత్మీయ సమావేశా నికి హాజరు కావాలని కోరుకుంటున్నాం. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డికి మద్దతుగా జరుగుతున్న ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ఎమ్మెల్సీ మహే ష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రచార కమి టీ బాధ్యులు మధుయాష్కి, గౌడ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, దేవర కద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం



శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ద్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరుకానున్నారు. కల్లు గీత కార్మికులు, గౌడ్ అన్నలు తప్పకుండా ఈ ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య సయోధ్య

- రాజీనామాకు చైర్మన్ వైస్ చైర్మన్ ల అంగీకారం



నవతెలంగాణ - వనపర్తి

గత కొంతకాలంగా బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య ఏర్పడిన మనస్పర్థలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశం నిర్వహించి సయోధ్య కుదిరించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, ప్రజలకు చేసిన సేవలలో కౌన్సిల్ చాలామేరకు విజయవంతం అయ్యిందని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశములో 4సంవత్సరాల 2 నెలల్లో పట్టణంలో జరిగిన మిషన్ భగీరథ, రోడ్ల విస్తరణ, అంతర్గత రోడ్లు, అనేక అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.

మిగిలిపోయిన పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య కొంత అగాధం, మనస్పర్థలు ఏర్పడటం వలన అవిశ్వాసానికి పరిస్థితులు దారితీసా యని పేర్కొన్నారు. కౌన్సిలర్ల అందరితో విస్తృతంగా చర్చించిన తర్వాత స్వచ్ఛందంగా చైర్మెన్, వైస్ చైర్మన్‌లు రాజీనామా చేయడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు.

తదుపరి మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు బీఆర్ఎస్ సభ్యులలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో చైర్మెన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, పాల్గొన్నారు.

అందరికీ ఉపాధి పనులు కల్పించాలి



నవతెలంగాణ - వీపనగండ్ల

అందరికీ ఉపాధి అందరికీ ఉపాధి పనులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంక గోపాల్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ఉపాధి పనుల ఉపాధి పనుల దగ్గరికి వెళ్లి కూలీల కూలీల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు.అనంతరం అనంతరం ఆయన మాట్లాడుతూ వర్ష భావంతో భూమి గట్టిపడిందని గడ్డపారలు దిగడం లేదన్నారు చిన్న పనికి ప్రభుత్వం లెక్కల ప్రకారం కూలి ఇస్తామంటే గిట్టుబాటు కాదన్నారు రోజుకు 274 రూపాయలు చెల్లిస్తామని చెబుతున్న 150 నుంచి 200 వరకు రావడం లేదన్నారు. నిత్య వసర ధరలు రోజు రోజుకి పెరిగిపో పెరిగిన ధరల తో పోలిస్తే కనీస కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనులు ఏ మూలకు సరిపోవడం లేదన్నారు. యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాల పార్టీ లు పార్లమెంట్‌లో పోరాడి ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి ఉపాధి హామీ పథకం ఎత్తి వేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఉపాధి హామీ పనులకు అవసరమై న పనిముట్ల సామాగ్రి 20ఏళ్ల నుంచి ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో టెంట్లు త్రాగునీరు, ప్రాథమిక చికిత్స కిట్లు, వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

నిబంధనలకు అనుగుణంగా పనులు చేయాలి



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు నిబంధనలకు అనుగుణంగా పనులు చేయాలని ఏపీవో శేఖర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని సంపత్ రావుపల్లి గ్రామంలో ఉపాధిలో చెరువు పొడికితీత పనులను ఏపీవో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మస్టర్‌లో పనులు చేసే వారి పేర్లు మాత్రమే నమోదు చేయాలన్నారు. పనులు చేయకుండా ఇంటి దగ్గరే ఉండే వారి పేర్లు రాస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు కొలతల ప్రకారం నిబంధనలకు నిబంధనలకు అనుగుణంగా చేయాలని కూలీలకు సూచించారు.

దర్జాగా లేని దర్జీల జీవితం

- టైలర్ల జీవన పోరాటం
- అంతర్జాతీయ దర్జీల దినోత్సవం టైలర్స్ డే

నవ తెలంగాణ- పెబ్బేరు

రెడీమేడ్ వస్త్రాల రాకతో దర్జీల జీవితాలు దర్జాగా లేకుండా పోయింది. ప్రతి వ్యక్తికి టైలర్ అవసరం ఉంటుంది. మనం ధరించే బట్టలు మనకు తగ్గట్టుగా కుట్టి ఇచ్చే వ్యక్తి టైలర్(దర్జీ) మంచి బట్టలతో మనం అందంగా హుందాగా కనపడటానికి దోహదపడే వ్యక్తి టైలర్ మనందరికీ అంతటి అవసరమైన వ్యక్తి టైలర్ ఈ వృత్తిలో కూడా సాధకబాధకాలు లేకపోలేదు. ఇప్పుడు రెడీమేడ్ గార్మెంట్స్ బ్రాండెడ్ షాపులు వచ్చేయడంతో టైలర్స్‌కి పని 70-75శాతం వరకు తగ్గిపోయింది. రెండు మూడు దశాబ్దాల ముందుకాలంలో వీరి వైభవం వెలిగిపోయేది.

ఉమ్మడి కుటుంబాలు వలన అందరికీ బట్టలు అవసరమే కనుక టైలర్స్‌కి చేతినిండా పని ఉండేది. ముఖ్యంగా సంక్రాంతి, దసరా వంటి పండుగల సమయాల్లో రాత్రుళ్ళు కూడా పని చేయాల్సి వచ్చేది. వేసవి సెలవుల తరువాత విద్యార్థులకు యూనిఫాం బట్టలు కుట్టే సీజన్ కూడా వీరికి కీలకమే. ఒకప్పుడు ఎంతో వైభవంగా వెలిగిన ట్రైలర్స్ ఇప్పుడు దర్జాగా ఉండలేక పోతున్నారు. కారణం నగరాల్లో పట్టణాల్లో రెడీమేడ్ గార్మెంట్ షాపులు బాగా పెరిగిపోవడం. అబ్బాయిలు, అమ్మాయిలు సాంప్రదాయం దుస్తు లు ధరించటం మానేసి నవనాగరికత ముసుగులో రెడీమేడ్ బట్టల కోసం వెంపర్లాడటం సాధారణమై పోయింది.

ఫ్యాషన్ అంటూ ఒంటికి అతుక్కుపోయే రెడీమేడ్ బట్టలు ధరిస్తున్నారు. ఈ ట్రెండ్ వలన టైలర్స్‌కి పని బాగా తగ్గిపోయింది. కుట్టిన బట్టలలో ఉన్న హుందాతనం రెడీమేడ్ దుస్తుల్లో ఉండదు. ఒకపక్క పని తగ్గిపోవడం, మరోవైపు ప్రభుత్వాల నుంచి ఎటువంటి రాయితీలు ప్రోత్సాహకాలు లేకపోవడంతో టైలర్స్ జీవనం భారంగా మారింది.

కొన్ని వృత్తుల వారికి జీవనభృతి ఇస్తున్న ప్రభుత్వాలు ఇంత ముఖ్యమైన దర్జీలకి ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ఈ విషయంలో ప్రభుత్వాలు స్పందించి టైలర్స్‌కి మేలుకలిగే విధానాలు అమలులోకి తేవాలి. మనం కూడా ఖరీదైన రెడీమేడ్ జోలికి పోకుండా బట్టలు కొని కుట్టడానికి మన టైలర్స్‌కి ఇస్తూ వారిని ఎంకరేజ్ చేయడంలో మనవంతు సహాయం మనం చేయాలి. తరతరాలుగా వస్తున్న ఈ వృత్తి అంతరించి పోకుండా ప్రభుత్వాలు, మనం కూడా చూడాలి.

గత రోజులు పోయాయి..

దర్జీల జీవితాలు ఒకప్పుడు బాగుండేవి ప్రస్తుతం కంప్యూటర్ సంఘం అభివృద్ధి చెందడంతో రెడీమేడ్ వస్త్రాల పై ఎక్కువగా ప్రజలు మక్కువ చూపుతున్నారు. వృత్తిని నమ్ముకున్న వారు అలాగే జీవనం సాగిస్తూ కుటుంబా లను నెట్టుకొస్తున్నారు. ప్రజలు దర్జీల వృత్తిపై ఆదరణ చూపాలని టైలర్ సీతారాం వెంకటేశ్వర్లు కోరారు. ప్రభుత్వాలు కూడా వృత్తిదారులను ఆదుకోవాలని ఆయన కోరారు.

- టైలర్ సీతారాం వెంకటేశ్వర్లు




కందనూలులో..


ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్ పరీక్షలు

• ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ భాష పేపర్-1 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటరమణ తెలిపారు. 6,854 మంది పరీక్షకు హాజరు కాగా, 434 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా 32 ఇంటర్ పరీక్షా కేంద్రాలలో జనరల్, వొకేషనల్ కలిపి 7,291 మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, 6872 మంది విద్యార్థులు హాజరయ్యారని, 437మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. జిల్లా కేంద్రంలోని గీతాంజలి, ప్రభుత్వ బాలికల, బాలుర, శ్రీనివాస పద్మావతి కళాశాలలో కొనసాగుతున్న నాలుగు పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తంగా 94శాతం హాజరయ్యారని తెలిపారు. గురువారం ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు తెలుగు మొదటి పేపర్ పరీక్ష ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.

కోడేరు : మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు మొత్తం విద్యార్థుల సంఖ్య 391. హాజరైన వారు 354, గైర్హాజర్ అయిన వారు 37 మంది అని ఎగ్జామ్స్ చీఫ్ సూపరిడెంట్ బళ్లారి శేఖర్ తెలిపారు.

తిమ్మాజిపేట : ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగినట్టు కళాశాల చీఫ్ సూపరిడెంట్ వెంకన్న తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 155 మంది విద్యార్థులు ఉండగా 151 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గై హాజరైనట్లు తెలిపారు.


తిమ్మాజిపేటలో..

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెంట్లవెల్లి తహసిల్దార్ హిమబిందుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సందర్భంగా గ్రామాల్లో రేషన్ కార్డులు లేని వారి దగ్గర దరఖాస్తులు తీసుకున్నారు. కానీ నేటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలు ప్రజలకు అందాలంటే తెల్ల రేషన్ కార్డు తప్ప కుండా ఉంటేనే అర్హులని ప్రకటించిందన్నారు. రేషన్ కార్డు లేనందున చాలా మంది పేద ప్రజలు ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారెంటీలకు, ప్రభుత్వం పథకాలకు అనర్హులౌతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీచేసి సంక్షేమ పథకాలను, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజు, తిమ్మస్వామి, రాము, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి


పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని యాపట్ల గ్రామ మాజీ సర్పంచ్ రంగినేని చంద్రజ్యోతి రామేశ్వరరావు కూతురు తేజస్వి వివాహం వేడుకకు ఆయన ఆహ్వానం మేరకు హైదరాబాద్ నాగోల్ అనంతుల రాంరెడ్డి గార్డెన్స్‌లో వారి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు తేజస్వి, చందన్‌లను మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు నూతన వధూవరులకు ఆశీర్వదించారు.

పాఠశాలపై విచారణ చేయాలని వినతి



వెల్దండ : మండల పరిధిలోని శాస్త్ర ఇంటర్నేషనల్ పాఠశాల మౌళిక వసతులపై విచారణ చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వెల్దండ ఎంఈఓ శంకర్ నాయక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మండలంలోని శాస్త్ర ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజుల వసూళ్లు చేసి విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. విచారణ జరిపిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సంతోష్, గిరిజన విద్యార్థి సంఘం తాలూకా అధ్యక్షుడు మహేష్, వెల్దండ మండల అధ్యక్షుడు రాహుల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కందనులులో భారీ చోరీ



కందనూలు : జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న లక్ష్మీ నగర్ కాలనీలో భారీ ఛోరీ చోటుచేసుకుంది. సోమవారం సాయంత్రం వివాహ వేడుకలకు వెళ్లగా, అదే రోజు రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లో ప్రవేశించి రూ.2లక్షల 25వేల నగదు, సుమారు 9కిలోల వెండి దేవుడు విగ్రహాలు చోరీకి గురైనట్లు యజమాని మిడిదొడ్డి బుచ్చయ్య తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై గోవర్ధన్ సిబ్బంది, క్లోజ్ టీంతో ఫింగర్ ప్రింట్స్ సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య



ఉప్పునుంతల : యాసంగి పంట మిర్చి, వేరుశనగ ధాన్యం దిగుబడి రాకపోవడంతో పిల్లల చదువుల భవిష్యత్తు ఆలోచిస్తూ ఆర్థిక భారం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆలోచిస్తూ మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో మధ్యాహ్నం ఉరి వేసుకుని రైతు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కోరటికల్ గ్రామానికి చెందిన రైతు కొత్తూరు మల్లయ్య (30) భార్య మైబమ్మ వ్యవసాయ పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి పైకప్పు ఇనుప రాడుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య ఆత్మహత్య చేసుకున్నాడు గమనించిన ఇంటి పక్కల ఇరుగు పొరుగువారు భార్యకు సమాచారం ఇవ్వడంతో భార్య ఇంటికి చేరుకొని మృతి చెందిన భర్తను చూసి బోరున విలపించి కన్నీరు మున్నీరయ్యింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఓటర్ నమోదుపై విద్యార్థులకు అవగాహన సదస్సు



కందనూలు : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ పీజీ కళాశాల, వికాస్ కళాశాలలో ఓటర్ నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి విద్యార్థులకు ఓటర్ నమోదు, ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, ఎన్‌వీఎస్‌పీ పోర్టల్ ద్వారా ఓటు నమోదు గురించి తెలుసుకోవడమే, దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ నమోదు వివరాల కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం, బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం విద్యార్థుల కు ఫారమ్-6 పత్రాలు అందించి ఓటు నమోదు చేయించుకునేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ మధుసూదన్ శర్మ, డీపీఎంలు అరుణా దేవి, శ్రీనివాసులు, సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం



కందనూలులో..

నవతెలంగాణ-కందనూలు

ప్రిజం ది పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సై గోవర్ధన్ హాజరై ప్రారంభించారు. విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులను అతిథులు ఆసక్తిగా తిలకించి, వివరాలను అడిగి తెలుసుకుని, విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మానవులందరికీ ఉపయోగపడే కొత్త కొత్త ఆవిష్కరణలను చేయాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న వైస్ ప్రిన్సిపాల్ దేవేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

బిజినేపల్లి : మన భారతీయ శాస్త్రీయతను ప్రశంసించే రోజు అని, వికసిత భారత్ కోసం స్వదేశీ సాంకేతికత అనే థీమ్‌తో ఈ సంవత్సరం నేషనల్ సైన్స్ డేను నిర్వహిస్తున్నామని పాలెం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.విద్యారాణి తెలిపారు. బుధవారం మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన భౌతిక శాస్త్ర అధ్యాపకులు శివ, కృష్ణ తేజ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆయా శాస్త్ర విభాగాల నుండి క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగరాజు, సుష్మ, రాధ కుమారి, స్వప్న, రామకృష్ణ, నాగలిం గం, రవికుమార్, రమేష్, యాదగిరి, హమీద్, మనోజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గుడ్లనర్వ పాఠశాల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సైన్స్ ప్రయోగాలు సైన్స్ ఎగ్జిబి ట్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో మహమ్మద్ ఖాజా, ఉపాధ్యాయులు పచ్చిపాల సుబ్బయ్య, లక్ష్మీనారాయణ, సుధా రాణి, రంజిత్ పాల్గొన్నారు.


ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల : మండలం కాంసానిపల్లిలో ప్రాథమిక పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. సైన్స్, మ్యాథ్స్, తెలుగు అంశాలతో కూడిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సమాధానాలు చెప్పారు. ఈ పోటీలలో గణేష్ అండ్ టీం మొదటి స్థానం, శివతేజ్ టీం ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు సరళ, అంబిక, ఆంజనేయులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రం సేన బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పలు రకాల ఎక్స్‌పెర్‌మెంట్స్ తయారుచేసి అలరించారు. దీనిలో భాగంగా సీడ్ మైగ్రేషన్, చంద్రయాన్-3, మ్యాజికల్ ఫెయిర్, వాటర్ ప్యూరిఫైయర్, వాటర్ క్లోరినేషన్, ఎయిర్ ప్రెజర్, టెలిఫోన్ ఎక్స్‌పెర్‌మెంట్స్ తయారు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ.రఫీ, మేనేజ్‌మెంట్ సభ్యులు ఎం.నాగరాజు, ఉపాధ్యాయులు భార్గవి, స్వప్న, స్వాతి, మెహరాజ్, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడూర్ : క్లాస్‌మెంట్ క్లబ్ తాడూరు శాఖ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఎంపీ యూపీఎస్ అంతారం పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో సైన్స్ పరికరాల ప్రదర్శన విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించిన వ్యాసరచన, క్విజ్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఇందుకు సహకరించిన వాసవి క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి, క్లాస్ మెంట్ క్లబ్ ప్రతినిధి నరసింహారావు, గ్రామ పెద్దలు చినరాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


బిజినపల్లిలో..


కోడేరులో..



బల్మూరులో..

బల్మూరు : మండలంలోని కొండనాగులలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రామచంద్రం అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థులు భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ వెంకటయ్యను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ అశోక్, జానుబాబు, డాక్టర్ దూప్ సింగ్, డాక్టర్ లక్ష్మాగౌడ్, డాక్టర్ కృష్ణగోపాల్, బాలరాజు, గాయత్రి, మల్లేష్, కిరణ్ గౌడ్, వెంకటస్వామి, నరసింహ్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, సైన్స్, ముగ్గుల పోటీలు, క్విజ్, సైన్స్ ఎక్సిబిషన్ నిర్వహించారు. సైన్స్ ఎక్సిబిషన్‌లో సుమారుగా 50 ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించారు. ఓజోన్ పొర ప్రాముఖ్యత, కూలీలు బరువు సులువుగా మోసే పరికరంలో వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


తిమ్మాజిపేటలో..

ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేదెవరు?

నవతెలంగాణ- వంగూరు

మండలంలోని పోతారెడ్డిపల్లి గ్రామ శివారులో అనుమతుల పేరిట అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేది ఎవరని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు ప్రశ్నించారు. బుధవారం పోతారెడ్డిపల్లి గ్రామాన్ని కొంతమంది గ్రామస్తులతో గ్రామ శివారులో వెళ్లి చూడగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లు అనుమతులు ఉన్నవి, లేనివి అన్ని కూడా కలిసి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గమనించామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ బావి అక్కడ ఉండడంతో చుట్టు పక్కల ఒకటి, రెండు కిలోమీటర్ల వరకు కూడా ఎవరు ఇసుక తీయకూడదని నిబంధనలను ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక మాఫియా దారులు అక్రమంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితవాడ నుంచి ట్రాక్టర్లు, టిప్పర్లు పోవడంతో ఎక్కువ దుమ్ముతో రోగాల బారిన పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ట్రాక్టర్లతో డంపు చేసి డంపు చేసిన ఇసుకను టిప్పర్లతో వేరే ప్రాంతానికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ ఉదాంతం అంతా కూడా పోలీస్, రెవెన్యూ అధికారులకు తెలిసే జరుగుతుందని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మామూళ్ల మత్తులో రెవెన్యూ, పోలీస్ అధికారులు ఉండడంతోనే ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని అర్థమవుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను వివరణ కోరగా అనుమతులు లేని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల నిరసన

• ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ

నవతెలంగాణ - తిమ్మాజిపేట



ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసిన రోగులు నిరసన వ్యక్తం చేసిన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆస్పత్రికి వివిధ గ్రామాలకు నుంచి రోగులు వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ఉదయం 9గంటల వచ్చారు. 11 గంటలైనా వైద్యులు రాకపోవడంతో విసుగెత్తి రోగులు వైద్యాధికారి ఛాంబర్‌లో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి ఆస్పత్రికి చేరు కొని రోగులతో మాట్లాడి శాంతింపచేశారు. అనంతరం అక్కడే ఉన్న ఫార్మసిస్ట్ బాలరాజుని పిలిపించి రోగులకు వైద్య చికిత్సలు చేయించారు. వైద్యులపై చర్యలు తీసుకోవాలని రోగులు డిమాండ్ చేశారు. ప్రతిరోజు ఇలాగే వస్తున్నారా అని ఎంపీపీ ఆరా తీయగా వారంలో రెండు రోజులు వస్తుందని వచ్చినా ఆస్పత్రికి 11గంటలకు వస్తుందని తెలిపారు. దీంతో ఎంపీపీ డీఎంహెచ్‌ఓకు, అడిషనల్ డీఎంహచ్‌ఓకు చరవాణిలో సమాచారం అందించారు. గత నెలలో ఇదే పరిస్థితి ఉండడంతో మెమో జారీ చేసినా వైద్యులలో మార్పు రాలేదు.



అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

• ఇటుకల తయారీకి తరలిస్తున్న మట్టి

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామ సమీపంలో గల ఈ నెంబర్ 330 లోనీ చెరువు కుంట(డొక్కల కుంట) నల్ల మట్టిని గ్రామానికి చెందిన కొంతమంది బడా నాయకులు తమ స్వార్థం కోసం ఊరుకొండ మండల కేంద్రంలోనీ ఓ రైతు వ్యవసాయ పొలంలో ఇటుకలు తయారు చేస్తున్న వ్యాపారికి విక్రయిస్తున్నట్లు సమాచారం. బుధవారం రాచాలపల్లి డొక్కలకుంట నుండి ఇటాచి, టిప్పర్ల సహాయంతో గ్రామం నుండి మండల కేంద్రానికి అక్రమంగా నల్లమట్టిని తరలిస్తుండడంతో గుర్తించిన గ్రామస్తులు మధు రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పరమేష్, భాస్కర్, ఎస్.ప్రశాంత్, శివ, నాగరాజు, మహేష్, గోవిందు, ప్రశాంత్‌లు సంఘటన స్థలానికి చేరుకొని.. అక్రమ మట్టి తరలింపును ఆపేశారు. రాచాలపల్లి గ్రామ అవసరాలకు, గ్రామానికి చెందిన రైతులకు ఉపయోగించుకోవాల్సిన నల్లమటిని కొంతమంది నాయకులు తమ స్వార్థం కోసం ఇతర ప్రాంతాలకు మట్టిని విక్రయించడం సరికాదన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.





స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల కేంద్రంలో బాలికల ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 23మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. వీరిలో డీఈఓగా సుమతి, ఎంఈఓగా గాయత్రి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా పూజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా భరత్ వ్యవహరించారు. చిన్నారులు చక్కటి వేషాధారణతో పాఠశాలను ఒక పండుగ వాతావరణం కల్పించి, వారి బోధన కౌశల్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పునుంతల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, జీవితంలో ఒక మంచి లక్ష్యాన్ని నిర్ణయించుకుని దానికి తగ్గట్టుగా కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించి ఉన్నతంగా ఎదిగి చదువుకున్న పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రామచంద్రారెడ్డి, శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.


వంగూరులో..


ఉప్పునుంతలలో..

వంగూరు : మండలంలోని తుమ్మలపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మణ్, డీఈఓగా లోకేష్, ఎంఈఓగా ప్రదీప్, ప్రధానోపాధ్యాయురాలుగా గాయత్రి, నందిని, దివ్యశ్రీ శివ ప్రసాద్, శివ, వరుణ్, సాత్విక, మధుప్రియ బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్‌నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్రునాయక్, ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీధర్, లక్ష్మీ బాయి, మమత, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ రఘుపతి రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రామస్వామి, వెంకటయ్యపాల్గొన్నారు.

కోడేరు వాసికి ఎంఫిల్‌లో బంగారు పథకం



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన సిద్దయ్య కుమారుడు రహీం ఖాద్రిని ఎంఫిల్‌లో బంగారు పతకం వరించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 16వ స్నాతకోత్సవంలో భాగంగా రహీం ఖాద్రికి బుధవారం బంగారు పతకాన్ని గవర్నర్ తమిళిసై బహుకరించారు. జీఎస్ గబ్రీయల్ పర్యవేక్షణలో అదురే ముస్లిం కథలు, భాషాశైలి, విశ్లేషణ అనే అంశంపై పరిశోధన చేయడం పట్ల బంగారు పతకం వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రొఫెసర్స్, పరిశోధక విద్యార్థులు, స్నేహితులు, విద్యావంతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమే ప్రపంచ మార్పుకు శ్రీకారం




నవతెలంగాణ-బిజినేపల్లి

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన పురగమనమే ప్రపంచ మానవ జీవ న శైలి మార్పుకు శ్రీకారమని రాష్ట్ర ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేం దర్ సింగ్ అన్నారు. హైదరాబాదులోని రాష్ట్ర ఉన్నత విద్యా డైరెక్టర్ ఛాంబర్‌లో బుధవారం ఆయన భవిష్యతు తరాలకు ఎంతో ఉపయోగపడే సైన్స్ రచనలు చేసిన డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యను ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ నాగయ్యతో కలిసి పూల బోకేతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఆల్ ఇండియా రేడియోలో ప్రతాప్ కౌటిళ్య ఇచ్చిన సైన్స్ టాక్స్ విద్యార్థులను శాస్త్రవేత్తలుగా మారేందుకు ఆసక్తి కలిగించాయన్నారు. భవిష్యతులో గొప్ప ఆవిష్కరణలు రావాలంటే సైన్స్‌పై మరిన్ని పుస్తక రచనలు చేసి భవిష్యతు తరాలకు మార్గదర్శిగా కావాలన్నారు.

6 గ్యారంటీలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ దే..

• మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

బడుగు బలహీనవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో ఇచ్చిన మాట ప్రకారం అమలు పరుస్తుందని.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిట్టని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షు డు కంఠం విజయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 క్యారంటీల హామీ ప్రకారం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం(ఆరోగ్యశ్రీ), అలాగే ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి దార బంగారయ్య, నాయకులు వెంకటేష్, సల్వాది నాగరాజు, బాలకృష్ణ, కంఠం రాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జోగులాంబ-గద్వాల
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

అందుబాటులో జిల్లా పోలీస్ కార్యాలయం

- ఎస్పీ రితిరాజ్



జోగులాంబ గద్వాల : ప్రజావాణిలో బాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంకు వచ్చిన ఫిర్యాదుల పై పోలీస్ ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలను తెలుసుకునేందుకు బాధితులు జిల్లా పోలీస్ కార్యాలయ రిసెప్షన్ నం 08546-2 73000కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తీసుకున్నా చర్యలను ఎప్పటికప్పుడు బాధితులు తమకు కావాలంటే తెలుసుకునేందుకు రిసెప్షన్ నెంబర్‌ను అందుబాటులోకి తేవడం జరిగిందని, ఫిర్యాదు దారుల కు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. ప్రతి రోజు (ప్రభుత్వ సెలవులలో మినహా)ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ఈ నెంబర్ అందు బాటులో ఉంటుందని , బాధితులు తమ పిర్యాదు పై పోలీస్ ఉన్నతాధికారులు చేపట్టినా చర్యలను ఈ నెంబర్ కు కాల్ చేసి తెలుసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

సైన్స్ ఫేర్‌ను పరిశీలించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మాచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన పరికరాలను గట్టు జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలన్నీ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో బాగా చదువుకొని పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలు కు ఎదగాలని, అదేవిధంగా సైంటిస్టులు డాక్టర్లు ఇలా అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన వాటిని ఇలా ప్రయోగాలు కూడా చేస్తారని అన్నారు. ఇలాంటివి ఇంకా ఎన్నో భవిష్యత్‌లో ఒక స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం నర్సింలు ఉపాధ్యాయులు చంద్రబాబు నాయుడు కృష్ణ గౌడ్ రఘు,పాఠశాల సిబ్బంది, ఈసాకు, రాముడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో బుధవారం మొదటిరోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. తెలుగు పరీక్ష పరీక్షకు 372 గాను 364 మంది విద్యార్థులు హాజరయ్యారు.8 మంది గైర్హాజరైనట్లు డిపార్ట్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్ , కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి తదితరులు తెలిపారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ దినోత్సవం



నవ తెలంగాణ - వీపనగండ్ల

ఉమ్మడి మండలంలోని దగడపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందు, ఉపాధ్యాయులు, పి ఈ టి వెంకటస్వామి, ఉపాధ్యాయులు భాస్కర్, రమేష్, రవికుమార్, సాయి గీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

డబుల్ బెడ్‌రూమ్‌ల..

ప్రజలకు నీటి ఇబ్బందులు తొలగించాలి

- జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాష



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్ల గుట్ట మీద ఉన్న డబుల్ బెడ్ రూమ ఇండ్ల ప్రజలకు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మోటర్లు కాలిపోయి 15 రోజులు గడుస్తున్న మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు పట్టించుకోలేదని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఎ ఖాదర్ పాష ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడ లేని విధంగా గుట్టమీద డబల్ బెడ్ రూమ్ లు నిర్మించడంతో ప్రజలు అన్నిటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , రెండు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకర్ వస్తుందని ఆ నీరు సరిపో వడం లేదని అన్నారు. మనిషికి ముఖ్యంగా మంచినీటి వసతి అని , దానిని కూడా ఇప్పటి అధికారులు పట్టించుకోవడంలేదని, దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు జంతువులకు కూడా నీరు లేక చనిపో తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వాటర్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ కు పోయే దారి కూడా సరిగ్గా లేదని, వెంటనే కలెక్టర్ మున్సిపల్ ఏఈ పరిశీలించి సరైన రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మల్దకల్ : మండలంలోని బిజ్వారం గ్రామంలో ఈరోజు వైఎస్ఆర్ సర్కిల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి బిజ్వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నా యకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో చెప్పిన 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తామని సీఎం చెప్పడం జరిగిందని, చెప్పిన వంద రోజులు కాకముందే ఆల్రెడీ 4 పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. అందులో భాగంగా రూ.500 గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల ఉచిత కరెంటు పథ కాన్ని ప్రారంభించారన్నారు. రాబోయే నెల రెండు నెలల్లో ఇంకా రెండు పథకాలను కూడా సీఎం అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజ్వారంకాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తక్షణమే టెట్ నోటిఫికేషన్ జారీ చేయాలి

- గద్వాల్ నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జీ బండారి సునంద్



నవతెలంగాణ - గట్టు

టెట్ తర్వాతే టీచర్ పోస్టులు పెంచి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. గట్టు మండల కేంద్రంలోని డీఎడ్ బీఎడ్ అభ్యర్థులు 2 లక్షల మంది టెట్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని, బీఎస్పీ గద్వాల ఇన్చార్జి బండారి సునంద్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే టెట్ నోటిఫికేషన్ జారీ చేయాలని, ఎన్ సీటీ ఈ నిబంధనల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి టెట్ నిర్వహించాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం టెట్ నిర్వహించి ఇప్పటికీ 8 నెలలు పూర్తయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ నిర్వహించకుండా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి సిద్ధం అవుతున్న నేపథ్యంలో డీఎడ్ , బీఎడ్ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టెట్ పరీక్ష నిర్వహించి వెంటనే 15వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని హామీ ఇచ్చిందని, డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వేస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కూడా 6వేలకు పెంచి ఎస్జీటీ అవకాశం బీఎడ్ అభ్యర్థులకు లేనందున బీఈడీ అభ్యర్థులకు పోస్టులు పెంచి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 11వేల పోస్టులతో డీయస్సీ నోటిఫికేషన్ వేయడం సమంజసం కాదని వెంటనే ప్రభుత్వం టెట్ నిర్వహించి తర్వాత మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇంచార్జి సునంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, శంకర్ ,పాల్గొన్నరు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్, సిబ్బందితో కలిసి మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశానుసారం నిర్వహించడం జరిగిందని ఇన్‌చార్జీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కొత్త ట్రెండ్ల సైబర్ నేరాలపై వివరించారు. పెట్టుబడి మోసాలు ఆన్లైన్ జాబ్ మోసం లోన్ యాప్ మోసాలు క్రెడిట్ డెబిట్ కార్డుల మోసాలు ఆధార్ బయోమెట్రిక్ మోసాలపై వివరించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ 2016 నుంచి ప్రతి సంవత్సరము ఆర్థిక అక్షరాస్యత వారాన్ని ఎఫ్ ఎల్ డబ్ల్యూ పాటిస్తూ బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తనలు నిమగ్నం అవ్వడానికి సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి ప్రజలకు ఆర్థిక విద్య సందేహాలు విస్తృతంగా ప్రచారం చేస్తుందని, ఈ సంవత్సరం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల థీమ్ ను 2024 ఫిబ్రవరి 26 నుండి మార్చి ఒకటి వరకు ఆర్థికంగా స్మార్ట్ అవ్వండని సేవింగ్ అండ్ పవర్ ఆఫ్ కాంపౌండింగ్ విద్యార్థుల కోసం బ్యాంకింగ్ ఎసెన్షియల్ డిజిటల్ , సైబర్ హైజిన్ పై ప్రాధాన్యత ఇస్తూ నేషనల్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్స్ ఎడ్యుకేషన్ యొక్క మొత్తం వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచుకోవడమే విద్యార్థుల ముఖ్య లక్షణం అని ,గ్రాడ్యుయేట్ విద్యార్థుల నుంచి వినూత్న ఆలోచనలు కోరడం, యువతలో ఆర్థిక అక్షరాస్యతను ప్రచారం చేయడానికి సృజనాత్మక వ్యూహాలపై ఉద్దేశించబడిందని, బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తన ప్రచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకోండని మేనేజర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎస్సై జయన్న, కళాశాల విద్యార్థులు , కళాశాల సిబ్బంది, బ్యాంక్ అధికారులు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఏడుగురు నిందితులు అరెస్ట్ : సీఐ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి, ఆదేశానుసారం డీ.ఎస్.పీ జె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామ శివారులో వడ్ల దొంగతనం కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేశామని వనపర్తి సీఐ నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామ శివారులో లిరిక్ ఆగ్రో ఫోరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే బాయిల్డ్ రైస్ మిల్ కాలేదు యజమాని శ్రీనివాస్ డైరెక్టర్ ఆమె కూతురు రిషిత వ్యవహరిస్తున్నారు.. అక్కడ సూపర్వైజర్‌గా మధు అనే వ్యక్తి లావాదేవీలను చూసుకుంటూ ఉంటాడని, ఈనెల 22న డీసీఎం టీఎస్ 31 టి ఏ3891, బొలెరో టిఎస్ 34 టిబి 4184 గల వాటిలో వడ్ల సంచులు నింపుకొని చుండగా యజమానుల సమాచారం నిమిత్తం అక్కడ సూపర్వైజర్ వెళ్లి చూడగా వారు పారిపోయారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు ఎస్ చేసుకుని దర్యాప్తు చేసి ఈనెల 26న ఏడుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఏవన్‌గా బిళ్ళ కంటి మౌనిష్ అలియాస్ మనీ ఎ2గా ఎండీ మహమూద్ ఏత్రిగా శ్రీనివాసులు ఏ ఫోర్ గా బాలాపీర్, ఏ 5 గా శివశంకర్ , ఏ 6 గా సాయికుమార్ 7 గా బాలరాజు అరెస్టు జరిగిందని , ఈనెల 28వ తేదీన మరో ఏడుగురు నిందితులను పెద్ద కొత్తపల్లి క్రాస్ రోడ్డు దగ్గర అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచడం జరిగిందని తెలిపారు. చోరీలో నిందితులుగా పోలీసుల దర్యాప్తులలో తేలింది ఏ 8 పెద్దకొత్తపల్లి కి చెందిన పాట ముని రాంబాబు ఏ 9, పెద్ద కొత్తపల్లి గ్రామం చెందిన జి పవన్ కళ్యాణ్ ఎ10 పెద్ద కార్పాముల అభిషేక్ రెడ్డి ఏ 11 నాగనూలు గ్రామానికి చెందిన గొడుగు స్వామి ఎ12 గుంట్రోపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ మల్లేష్ ఏ 13 గుండ్రావుపల్లి గ్రామానికి చెందిన పూరు శివశంకర్ ఏ14 పెద్ద కార్ పాముల గ్రామానికి చెందిన యాతం యాదగిరి ఈ ఏడుగురు నిందితులు పెద్దకొత్తపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఉన్నట్లు సమాచారం అందడంతో వనపర్తి సిఐ నాగభూషణం చిన్నంబావి ఎస్సై గోపాల్పేట్ ఎస్సై పానగల్ ఎస్సై వీపనగండ్ల ఎస్సైవారి సిబ్బందితో దాడి చేసి వీరిని అరెస్టు చేసి వేరే నుంచి రూ. 5 లక్షల 50 వేలు, 13 మొబైల్ ఫోన్లు , ఐదు బొలెరో వ్యాన్లు, ఒక మహేంద్ర జుటో వాహనం, డీసీఎం వ్యాన్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు. వీరు గత కొన్ని రోజుల నుంచి కోడేరు పెద్ద దగడ బల్మూరు వెల్దండ గ్రామాలలో సీఎంఆర్ ఒడ్లు గోదాంల నుంచి చెట్లను పగలగొట్టి దొంగతనాలు చేసి దగ్గర్లో గల రైస్ మిల్లులకు వడ్లను అమ్మి డబ్బులు పొందుతున్నారని తెలిపారు ఈ కేసును త్వరగా ఛేదించడంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ నాగభూషణం, చిన్నంబాయి గోపాల్పేట్ పానగల్ వీపనగండ్ల ఎస్సై, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ : మండల కేంద్రంలోనీ ఒకటవ వార్డులో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులను ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ భూమీ పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రెడ్డి సంఘ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ శిశుపాల్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, రామస్వామి, కిష్టాలు, బాబా, కానుగుల శ్రీనివాసులు, ఒలియోద్దీన్, వెంకటయ్య, ఆప్ దిన్ ఉన్నారు. అలాగే మండల పరిధిలోని రాచూర్‌లో సీసీ రోడ్డు ప్రారంభించారు. రూ.55లక్షల సీసీ రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గున్నెళ్ళ శ్రీనివాస్, జయ రాం, జగదీశ్వర్, చెట్ల శ్రీశైలం, రాజు, కాశన్న, వెంకటయ్య, శ్రీనివాస్, శ్రీహరి, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఉప్పునుంతల : మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల చెన్నయ్య (70) ఐదు రోజుల క్రితం బ్రేన్ స్ట్రోక్ రావడంతో కాలు, చెయ్యి స్పర్శ లేకపో వడంతో వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా బుధ వారం అర్ధరా త్రి చనిపోయినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ చనిపోయిన విషయం తెలు సుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల నగదు, 100 కేజీల బియ్యం ఆర్థిక సాయంగా ఇచ్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ఊరుకొండ : మండలంలోని ఊరుకొండ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం సైన్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఆవర్తన పట్టికలోని మూలకాల పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రయోగశాలలోని వివిధ ఉపకరణాలను ప్రదర్శించి వాటికి సంబంధించిన టువంటి విషయాలను ఆ పరికరాలను ప్రయోగశాలలో ఏ విధంగా ఉపయోగిస్తామో అనే విషయంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. సైన్స్ దినోత్సవ పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు క్లాస్ మేట్ క్లబ్ కల్వకుర్తి, పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు జగ్గ బహుమతులను ప్రదానం చేసేందుకు ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్, సైన్సు ఉపాధ్యాయులు చెన్నయ్య, శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు హబీబ్ ఉన్నిసా బేగం, పత్య, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, యాదయ్య జగ్గ, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీని సన్మానించిన గట్టు ఎంపీపీ



నవతెలంగాణ - గట్టు

అయిజ మండల పరిషత్ కార్యాలయంలోని నూతగా ఎంపీపీ గా ఎన్నికైన ఉప్పల ప్రహల్లాద రెడ్డిని గట్టు ఎంపీపీ, జిల్లా ఎంపీపీ ల సంఘం అధ్యక్షులు జే. విజయ్ కుమార్ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఆర్థికసాయం



గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని మండల పరిధిలోని తప్పెట్లమొర్స్ గ్రామ మంగళవారం గ్యాస్ మంటల ద్వారా నష్టపోయినా బాధితురాలిని తలారి మల్లీశ్వరి వారికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరిత తిరుపతయ్య నిత్యావసర సరుకులు , ఆర్థిక సహాయం అందజేశారు ప్రభుత్వపరంగా ఆదుకుంటానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో తప్పెట్లమొర్స్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గమ్మ నర్సింహులు, రంగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ షాక్ తో యువరైతు మృతి

- బోర్ మోటర్ కేబుల్ వైర్ అర్త్ కావడంతో ప్రమాదం



ధరూర్ : మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో యువరైతు లొడ్డ తిప్పన్న అలియాస్ రాజేష్ 30 అనే వ్యక్తి తమ తమ వ్యవసాయ పొలంలోని బోరు మోటర్ దగ్గర కేబుల్ వైరు అర్త్ కావడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

మ జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ సంబురాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు ఈ ప్రదర్శనలో వినూత్నమైన 35 సైన్స్ ప్రయోగాలను చేపట్టారు.చంద్రయాన్-3 ప్రయోగము, విష పాముల నుండి రైతును రక్షించే టార్చ్ లైట్, వ్యర్థ పదార్థాలతో పండ్లను సులభంగా కోయు పరికరం,రాకెట్ ప్రయోగము, పర్యావరణహిత జీవ శైతిల్య కుండీల తయారీ, మైక్రోస్కోప్ తయారీ, పీడనంతో పనిచేయు యంత్రాల తయారీ, మానవుని దేహం యొక్క భాగాల మోడల్, అగ్నిపర్వతం బద్దలవ్వడం, విద్యుత్ ఉత్పత్తి తయారీ, పొగ త్రాగడం వల్ల కలిగే అనర్థాలు, వాయు కాలుష్య నివారణ పద్ధతులు, నీటిని శుద్ధి చేయు నూతన విధానాలు, వ్యర్థాల నుంచి అర్థవంతమైన ఉపకరణాల తయారీ , రోగులకు సహాయ కరమైన పరికర తయారీ మొదలైన సైన్స్ ప్రయోగాలను విద్యార్థులు ఎంతో ఉత్సాహవంతంగా కనబరిచారు. ఉత్తమంగా చేసిన విద్యార్థులకు జూనియర్,సీనియర్ విభాగాల నుంచి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ గారు,ఈశ్వర్ లాల్, నరసింహ గారు, రామకృష్ణ, కల్పన, రామచంద్రమ్మ పాల్గొన్నారు.

కాటమయ్య స్వామి పాట విడుదల..



నవతెలంగాణ- వెల్దండ

గౌడ కులస్తుల వృత్తి నీ తెలియజేసే విధంగా నిర్మించిన ఏమి సేతురా ఓ కటమయ్య స్వామీ పాటను వెల్దండ మండల గౌడ అధ్యక్షులు మట్ట వెంకటయ్య గౌడ్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ వృత్తిని తెలియజేస్తూ తేజ ఫోక్ సాంగ్స్ పాడిన ఈ అద్భుతమైన పాటను గౌడ కులస్తులందరూ సబ్ స్క్రైబ్ చేసుకోవాలన్నారు. పాటకు దర్శకత్వం వహించిన కేశమోని వెంకటేష్ గౌడ్, అక్షిత గౌడ్, రచయిత సిద్ది యాదవ్, యాక్టర్ తేజ, హీరోయిన్ అను, గాయకుడు హనుమంతు యాదవ్, కెమెరామన్ అనీల్‌లను ఆయన అభినందించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కావడంతో నారాయ ణపేట జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. జిల్లా పరిధిలో మొత్తం 16 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ప్రజలు ఎవరూ గుంపులు గుంపులుగా ఉండరాదని , ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరీక్ష ముగిసే వరకు పోలీస్ అధికారులు, సిబంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్ష కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసి వేయయాలన్నారు.

పల్స్ పోలియో పై అవగాహన ఉండాలి

- డివిజన్ ఆరోగ్య విద్యా బోధకులు నటరాజ్

ఊరుకొండ : మండలంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తప్పనిసరిగా పల్స్ పోలియోపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డివిజన్ ఆరోగ్య విద్యా బోధకులు నటరాజ్ ఉన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలకు పల్స్ పోలియోపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నటరాజ్ మాట్లాడుతూ..ఊరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాలుగు ఆరోగ్య ఉప కేంద్రాలకు సంబంధించి వయస్సు 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు మార్చి 3న పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలో 3 రూట్ల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో 20 పోలియో బృందాల ద్వారా వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తల ద్వారా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డివిజన్ ఆరోగ్య విద్యా బోధకులు నటరాజ్, అంగన్వాడి సూపర్వైజర్ అరుణ, మండల ఆరోగ్య పర్యవేక్షకులు ప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని .. అధికారంలో తీసుకొని రావాలి

- చల్లా వంశీధర్ రెడ్డి • కాంగ్రెస్ పార్టీలో భారీ చేరిక



ఊట్కూర్ : కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో తీసుకుని రావాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీధర్ రెడ్డి అన్నారు . బుధవారం మండల కేంద్రమైన ఊట్కూర్ కు చెందిన తెరాస సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ నాయకులు , కార్యకర్తలు తదితరులు దాదాపు 300 మంది సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీధర్ రెడ్డి , మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటీ శ్రీహరి సమక్షంలో ఊట్కూర్‌లో ఏర్పాటుచేసిన సభలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పేదవాడికి అధిక భారాన్ని మోపీ ఆదానీ, అంబానీలకి పని చేసే విధంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలంతా సహకరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సోనియా గాంధీ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి 69 జీవో ప్రకారం నారాయణపేట జిల్లాకు దాదాపు 25 వేల ఎకరాలకు సాగునీరు తీసుకురావడానికి తాము కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు ఫోర్ లైన్ కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు . ప్రజల ఆశీస్సులతో 6 గ్యారంటీలు అమలు అవుతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నాలుగు గ్యారంటీలు అమలు చేసిందని, మరో రెండు గ్యారెంటీలు త్వరలో అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, ఊట్కూర్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి , మాజీ ఎంపీపీ మణెమ్మ , ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రెహమాన్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు లింగం , జలాల్ , మల్లేపల్లి అశోక్ , నాయకులు శివరామరాజు , జగదీష్ గౌడ్, నాసిర్ ఖాన్ , మోహన్ , ఎస్ఎం షకీల్ సామీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయంపై దృష్టి సారించాలి

- డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డీ. దత్తాత్రేయ



ఊట్కూర్ : రైతులు సమగ్ర వ్యవసాయంపై దృష్టి పెట్టాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డీ దత్తాత్రేయ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ రైతులు సమగ్ర వ్యవసాయంపై దృష్టి పెట్టాలని కోరారు. అదేవిధంగా చిన్న, సన్న కారు రైతులు ఎక్కువగా పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్ల చేపలు పట్టుపురుగులు తదితర పెంపకం చేపడితే కచ్చితంగా ఆదాయం పొందడమే కాక భూసారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడి వచ్చి ఆర్థికంగా లబ్ధిపొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మూడెకరాలు ఉన్న రైతులు సమగ్రంగా వ్యవసాయం ఎలా చేయాలో సూచించారు. విత్తనాలు, పురుగు మందులతో నష్టం వాటిల్లితే చట్టం ద్వారా సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చుని సూచించారు. అందుకు వీలుగా జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాలని అన్నారు. అనంతరం అసిస్టెంట్ పబ్లిక్ స్యూటర్ సురేష్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని, నిత్యావసర సరుకుల చట్టం ద్వారా ప్రతి వ్యక్తి తమ రసీదులను జాగ్రత్త ఉంచుకోవాలన్నారు. సీనియర్ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతుందని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైన విశ్వకర్మ యోజన, కిసాన్ సమ్మాన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజన, అలాంటి పథకాలు ఉన్నాయని రైతులు వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆనంద్ , అగ్రికల్చర్ ఈవో గణేష్ రెడ్డి , అగ్రికల్చర్ ఏ ఈ ఓ ఆఫీసర్ కల్పన చరణ్ , గ్రామ కార్యదర్శి లోకేష్ , హెడ్ కానిస్టేబుల్ సురేందర్ గౌడ్, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి.. బయలుదేరిన నాయకులు



ఊట్కూర్ : మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం విస్తృత స్థాయి సమావేశానికి మండలం నుండి ప్రత్యేక వాహనంలో బయలుదేరారు బయలుదేరిన వారిలో అజీజ్ ఖాన్ నాగేష్ గౌడ్ తోపాటు తదితరులు బయలుదేరారు.

విజేతగా గండికోట వారియర్స్

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం గట్టుకడిపల్లి గ్రామ సమీపంలో నిర్వహించిన యూపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ వారం రోజులుగా కొనసాగుతూ బుధవారం ఫైనల్ మ్యాచ్ లో తలపడిన గండికోట వారియర్స్, భీమ్ వారియర్స్ తలబడగా గండికోట వారియర్స్ మొదటి ప్రైజ్ విజేతగా నిలిచి, రెండవ ప్రైస్ బీమ్ వారియర్స్ దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని దాతల సహకారంతో అద్భుతంగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ పలువురు అభినందనలు తెలిపారు. క్రికెట్ జట్లకు బహుమతులుగా మొదటి విజేతగా గండికోట వారియర్స్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, విజేత భీం వారియర్స్ రెండవ బహుమతి గోపిరెడ్డి రఘుపతి రెడ్డి, ట్రోఫీల దాత కట్ట అచ్యుతారెడ్డి టోర్నమెంట్ సహకార దాతలు ఎంపీపీ తిప్పర్తి నరసింహారెడ్డి, కామ్సన్పల్లి మాజీ సర్పంచ్ కర్ణ లక్ష్మీనారాయణ, బోడ శేఖర్, తిరుమలాపూర్ కొట్టే శ్రీను, బయ్య నరేష్, కొట్టే శ్రీను, కలమండల రామస్వామి, గంధసిరి మనోహర్, డిజె స్పాన్సర్ నాగరాజు, గణేష్ ప్లేయర్లకు అన్నదానం దాతలు యారి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నవీన్, శివ, నరేష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేట టౌన్ : ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కేసులకు సంబంధించిన నష్ట పరిహారం కొంత ఆలస్యం జరుగుతుందని సీ సెక్షన్ సిబ్బంది వేరే పనులు, ఎన్నికల విధులలో ఉండటం వల్ల జ్యాప్యం జరిగిందని, ఇకపై రెండు వారాలకోసారి నష్ట పరిహారం చెల్లింపు విషయంలో సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. 26 ఎస్సీ, ఎస్టీ కేసులలో 13 కేసులకు సంబంధించిన వారి బ్యాంకు అకౌంట్ వివరాలు లేకపోవడంతో నష్టపరిహారం అందలేదని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు ఎక్కువగా మద్దూర్ , కోస్గి మండలాల్లో ఎక్కువగా ఉంటున్నాయని, అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థు లకు ఉపకార వేతనాలు అందించేందుకు గతంలో ఆ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేవని, ఆ సమస్యను గుర్తించి పాఠశాలల్లోనే రెవెన్యూ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అక్కడే కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని, ఇప్పటిదాకా జిల్లాలో దాదాపు 2,500 మంది విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత మళ్లీ ఒకసారి జిల్లాలోని 8 నుంచి 10 వ తరగతి చదివే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఆయా పాఠశాలల్లోనే కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారి కన్యాకుమారి, రెవిన్యూ, విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అక్కడే కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలనే ఆలోచన మన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దే అని సంక్షేమ అధికారి కన్యాకుమారి సమావేశంలో తెలిపి కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విదేశంలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్ళే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.20 లక్షల ఉపకార వేతనం ఇవ్వడం జరుగుతుందని, ఒక విద్యార్థికి రూ.20 లక్షల ఉపకార వేతనం మంజూరు చేసినట్లు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు విదేశాలకు వెళ్లే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఇచ్చే రూ.20లక్షల ఉపకార వేతనంపై అవగాహన కల్పించాలని, అవసరమైతే ప్రతి గ్రామపంచాయతీలో ఈ ఉపకార వేతన పథకం కర పత్రాలతో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఇకపైవిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను శనివారం పెట్టుకోవాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికా రులు కొంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అంతకు ముందు సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులకు నష్టపరిహారంతో పాటు భద్రత కల్పించాలన్నారు. 2022, 2023, 2024 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను వెల్లడించారు. 40 ఎస్సీ, ఎస్టీ కేసులలో 13 కేసులు పాల్స్ అవ్వడంతో వాటిని డిస్ మిస్ చేయడం జరిగిందన్నారు.ఈ కేసులలో నష్టపరిహారం మూడు దశల్లో అందుతుందని, ఆ మూడు దశలపై ఎస్పీ తెలిపారు. చార్జిషీట్ వేసిన 26 కేసు లకు సంబంధించిన నష్ట పరిహారం పెండింగ్‌లో ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు లపై అవగాహన కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కమిటీ స భ్యులు డీఎస్పీ నల్లపు లింగయ్య, డీసీ ఆర్పీ డీఎస్పీ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హరినాథ్ రెడ్డి, డీ టీ ఓ యాదగిరి, డీఈవో అబ్దుల్ ఘనీ, డీఆర్డీఏ రాజేశ్వరి,ఆరోగ్య శాఖ అధికారి బిక్షపతి,మున్సిపల్‌కమిషనర్ సునీత పాల్గొన్నారు.



ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



నారాయణపేటటౌన్‌లో..

నారాయణపేటటౌన్ : డీఈఓ కార్యాలయ ఆవరణలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28వ తేదీ భారతదేశం గర్వించదగ్గ రోజని, ప్రపంచ విజ్ఞాన శాస్త్ర యవనికపై భారతదేశ కీర్తి పతాకం ఎగరవేయబడిన రోజు, ఆచార్య చంద్రశేఖర వెంకట రామన్ అద్భుత ఆవిష్కరణ చేసిన రోజు, విదేశీ పరిపాలనలో మగ్గుతున్న ఆ సమయంలో భారత దేశంనుంచి అటువంటి అద్భు తం ఆవిష్కరించబడడం ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసిన రోజు అని అ న్నారు.1930లో రామన్ ఎఫెక్ట్ గా పిలవబడిన ఆ ఆవిష్కరణకు నోబెల్ బహుమతి ప్రకటించగానే యావత్



కోస్గిలో..

భారతం పుల కించిపోయిందని, ఆ విధమైన అద్భుత ఆవిష్కరణకు కారణభూతమైన నేపథ్యాన్ని ఈ జాతి స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. మన భారత ప్రభుత్వం రామన్ ఎఫెక్ట్ కనుగొనబడిన ఆ రోజుని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీవీరామన్ ఫోరం అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఫిబ్రవరి నెల 2024 నిలువు రాళ్ల పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ హెచ్. భాను ప్రకాష్, ఏఎంఓ విద్యాసాగర్, సీఓ నాగార్జున రెడ్డి, సివి రామన్ సైన్సు ఫోరమ్ అధ్యక్షుడు బిజీ కనకప్ప మరియు సభ్యులు మహేష్ కుమార్, రాములు,బస్వరాజ్, జయంత్, రాధాకృష్ణ,శ్రీనివాసులు, సక్సేనా,రవీందర్ కార్యా లయ సిబ్బంది శశికళ, శ్రీనివాస్ రంజిత్ పాల్గొన్నారు.

లిటిల్ స్టార్స్ హైస్కూల్లో ..

జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోజాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పీ.ఉమా మనోహర్ గౌడ్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అంతకుముందు సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో..

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల (బాలుర)లో వైజ్ఞానిక ప్రదర్శన (శాస్త్రీయ ప్రదర్శన) బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.ఎ.రషీద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమా ధికారి ఎం.ఏ. రషీద్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక యుగంలో ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ ఆధునిక కాలంలో సైన్స్ అండ్ టెక్నాలజీలో పురోగతి సాధిస్తేనే సమాజం పురోగమిస్తుందన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిని పాఠశాల ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ ఖాన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ కాజీం హుస్సేన్, సిబ్బంది మహమ్మద్ అలీం, నారాయణ, ఫైజ్ అహ్మద్, శివ కుమార్, శ్రీదేవి పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఆది మానవుడిని ఆధునిక మానవుడి సాయికి తీసుకెళ్లింది సైన్స్ అని, సైన్స్ పై విద్యార్థులకు బాల్య దశ నుంచి ఆసక్తి పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా విద్యాశాఖధికారి అబ్దుల్ ఘనీ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నిడుగుర్తి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘనీ చేతుల మీదుగా పూజ కార్యక్రమం, రిబెన్ కట్టింగ్ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దాదాపు 48 వివిధ ప్రాజెక్ట్ నీ పరిశీలించి, అందుకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడుగుర్తి పాఠశాల బృందానికి ప్రత్యేకంగాఅభినందించారు. చంద్రయాన్ రాకెట్ నమూనా, క్రేన్ పనితీరు విధానం, అగ్నిపర్వతం విస్ఫోటనం, గ్రహాల కదలిక తీరు తదితర ఎంతో చక్కగా చేశారని పేర్కొన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవాలనే జిజ్ఞాస, ప్రకృతిని ప్రశ్నించే ధృకోణంలో చూసే అలవాటు పాఠశాల స్థాయిలోనే అభివృధి చేయాలని , అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులలో అవకాశం కల్పించేలా కృషి చేయాలన్నారు. అలాగే ఊట్కూర్ మండల కేంద్రంలోని గీతాంజలి గ్రామర్ పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోబో ప్రాజెక్ట్ అఖిల్ కిరణ్ , చంద్రయాన్ ప్రాజెక్ట్ అరుణ్ నవీన్ చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో మండల విద్యాధికారి వెంకటయ్య , ఏ ఎం ఓ విద్యా సాగర్, జిల్లా సెక్టరియల్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, డీఆర్పీ శ్రీకాంత్, చంద్ర శేఖర్ రెడ్డి, సీ ఆర్ పీ భీమన్న, ప్రధానోపా ధ్యాయులు లక్ష్మారెడ్డి , ఉపాధ్యాయులు పద్మ , సునీత, వెంకటప్ప , సుజాత , సలాం, లియాకత్,శ్రీనివాస్,ఆంజనేయులువిద్యార్థులు పాల్గొన్నారు.

కోస్గి : విద్యార్థుల కోసం తర చూ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు (సైన్స్ ఫెయిర్స్) నిర్వహించడంతో పాటు విద్యార్థులు పాల్గొనేటట్లు చేస్తే వారు ఎంతో ప్రేరణ పొందే అవకాశం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లప్ప అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ముశ్రీ ఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన, చిత్రలేఖన, ఉపన్యాసం, కవితాగానం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ హరిత దళ పాఠశాల సమన్వయకర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ విషయ పరిజ్ఞానం విస్తృత పరచడంలో ప్రత్యక్ష పరిశీలనలు, అనుభవాలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి పరిశోధనలు, ప్రాజెక్టుల ద్వారా ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులలో గల సృజనత్మకత గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వె లుగులోకి రావడం ఖాయమని



మాగనూర్‌లో..

అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విత్తనాలు మొలకెత్తే విధానం, రాష్ట్ర రాజధానుల గుర్తింపు, ఆమ్లాలు క్షారాలు, దర్పణాలు ప్రతిబింబాలు, హరిత నగరం, డిఎన్ఎ, ఆర్ ఎన్ ఏ నిర్మాణం, వివిధ రసాయనిక మూలకాలు వాటి చర్యలు, మొక్కలలో గల ప్రత్యుత్పత్తి రకాలు, ఆదర్శ గ్రామం, వంటి అంశాల పై రూపొందించిన నమూనాలు ప్రదర్శనంశాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, శకుంతల, శ్రీదేవి, మాధవరెడ్డి, రాజశేఖర్, ఆంజనేయులు, మోహన మురళి , పాఠశాల యాజమాన్యం అవినాష్, అభిలాష్ , ప్రధానోపధ్యాయులు పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్వ : విద్యార్థులు చిన్నప్పటి నుచే సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. క్విజ్ పోటీలలో అత్యధికంగా మార్కులు సాధించి అబ్దుల్ కలాం టీమ్ విజేతగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ సర్ సీవీ రామన్ విజ్ఞాన శాస్త్రానికి చేసిన సేవలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విజ్ఞాన రంగంలో వెలకట్టలేని సేవలు అందించి సీ వీ.రామన్ ప్రపంచ అత్యున్నత నోబెల్ బహుమతి సాధించా రన్నారు. అలాంటి గొప్ప శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థు లంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైవే టు పాఠశాలలైన ప్రతిభ హై స్కూల్, సూర్య విద్య మంది ర్లలో కూడా సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాధ్యాయులు నాగలక్ష్మి,కె.రాజేష్,కురుమూర్తి, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హనుమంత్ రెడ్డి,సత్యంతోపాటు ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ : మండలంలోని నేరడగం గ్రామంలో శ్రీ సిద్ధ లింగేశ్వర విద్యాలయంలో విద్యార్థులు సైన్స్ డే సందర్భంగా బుధవారం వివిధ రకాల ప్రాజెక్టులను విద్యార్థులు శ్రీ సిద్ధ లింగేశ్వర యజమాన్యం, శ్రీ పంచమ సిద్ధలింగ మహా స్వాముల వారి ఆధ్వర్యంలో విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శన చేశారు. అదేవిధంగా రకరకాల ప్రాజెక్టులను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు అక్కడికి విచ్చేసిన వారందరికీ చాలా చక్కగా బోధించి వినిపించడం జరిగింది. ఇట్టి ప్రాజెక్టులను విని తల్లిదండ్రులు సంతోష పడుతూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు , ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



ఊట్కూర్‌లో..